నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 25 జనవరి 2026 పేజీలు 8
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట



# పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తాం



### పోలీస్ ఫిట్ గా ఉన్నప్పుడే సమాజం ఫిట్

### పోలీస్ సిబ్బందికి, కుటుంబ సభ్యులకు వైద్య శిబిరం

### శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ,ఎస్పీ కె నరసింహ

### వైద్య పరీక్షలు చేయించుకున్న 600 మందికి పైగా పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలు

**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** జిల్లా పోలీస్ కార్యాలయం లో శనివారం పోలీసు సిబ్బందికి, వారి కుటుంబ సభ్యుల సంక్షేమంలో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్, జిల్లా ఎస్పీ నరసింహ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, సూర్యాపేట పట్టణానికి చెందిన హెల్త్ పై ఆస్పటల్ యాజమాన్యం ,సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలి. పోలీస్ ఫిట్ గా ఉన్నప్పుడే సమాజం ఫిట్ గా ఉంటుంది అని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్అన్నారు, పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యుల సంక్షేమంలో జిల్లా ఎస్పి నరసింహ చొరవ ప్రశంసనీయం అని కలక్టర్ తెలిపినారు. పోలీసు సిబ్బంది విరామం లేకుండా విధులు నిర్వర్తిస్తూ. కుటుంబాల ఆరోగ్యం పట్ల, వ్యక్తిగత ఆరోగ్యం పట్ల, అశ్రద్ధ చేస్తుంటారు, పని భారం కారణంగా సమయానికి వైద్య పరీక్షలు చేయించుకోలేక పోతున్నారు. సిబ్బంది సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా వైద్య శిభిరం పోలీసు సిబ్బందికి వారి కుటుంబాలకు ఎంతగానో ఉపయోగకరం అని కలెక్టర్ అన్నారు. సిబ్బంది సంక్షేమ కోసం ఆలోచన చేసి ఇంత పెద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేసిన జిల్లా పోలీసు శాఖకు , ఎస్పీ కి అభినందనలు తెలిపినారు. (మిగతా వార్త 2వ పేజీలో)

# జాన్ పహాడ్ దర్గాను దర్శించుకున్న మైనారిటీ శాఖ మంత్రి అజారుద్దీన్



**పాలకీడు, మేజర్ న్యూస్:** పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గా ఉర్సు మహోత్సవం లో మూడవ రోజున తెలంగాణ మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్ సైదులు బాబా దర్గాను దర్శించుకోవడం జరిగింది.దర్గా ముజావర్, స్థానిక నాయకులు, అభిమానులు మంత్రికి స్వాగతం పలుకుతూ గంధం, దటీలతో, పకీరుల బ్యాండ్ మేళంతో దర్గా లోకి తీసుకెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో తెలంగాణ మైనారిటీ శాఖమంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతమైన జాన్ పహాడ్ సైదులు బాబా దర్గాను దర్శించుకునే అవకాశం నాకు రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆ దేవుని కృప ఉంటే వచ్చే సంవత్సరం కూడా వస్తానని ఆ దేవుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఉర్సులో మూడో రోజు అయినందున ముజావర్ సాయంత్రం సైదులు బాబా సమా ధుల వద్ద దీపారాధనతో ఉర్సు ముగింపు కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ, స్థానిక ఎమ్మార్వో కమలాకర్, సిఐ చరమందరాజు, ఎస్సైలు రవీందర్, కోటేష్, బాబు, స్థానిక నాయకులు మాజీ ఎంపీపీ గోపాల్, మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్, బెల్లంకొండ నరసింహారావు సర్పంచులు నాయకులు క్రికెటర్ అజారుద్దీన్ అభిమానులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఓటర్ల జాబితాపై హైకోర్టు మధ్యంతర ఆదేశాలు



**సూర్యాపేట మేజర్ న్యూస్:** సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో విడుదల చేసిన తుది ఓటర్ల జాబితాలో లోపాలున్నాయంటూ దాఖలైన పిటిషన్?పై తెలంగాణ హైకోర్టు కీలక మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితాలో కుల రిజర్వేషన్, వార్డు వారీ కేటాయింపుల్లో వ్యత్యాసాలు ఉన్నాయని, డూప్లికేట్ ఓట్లు, మరణించిన వ్యక్తుల పేర్లు తొలగించలేదని ఆరోపిస్తూ సూర్యాపేటకు చెందిన డి. శివప్రసాద్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్?పై జస్టిస్ బి. విజయసేన్ రెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు.పిటిషనర్ తరఫున న్యాయవాది ఆర్. శ్రీధర్ వాదనలు వినిపించగా, ప్రభుత్వం, ఎన్నికల సంఘం, మున్సిపల్ అధికారుల తరఫున సంబంధిత న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా కోర్టు స్పందిస్తూ, పిటిషనర్ 19 జనవరి 2026 న ఇచ్చిన అభ్యంతరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించాలని ఆదేశించింది. కుల రిజర్వేషన్, వార్డు వారీ రిజర్వేషన్ కేటాయింపుల్లో ఉన్న లోపాలపై పిటిషనర్కు వాదించే అవకాశం కల్పించి, చట్టప్రకారం నిర్ణయం (మిగతా వార్త 2వ పేజీలో)

# షిరిడీ సాయిబాబాపై ఎవ్వరూ అనుచిత వ్యాఖ్యలు చేయరాదు

### తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు

### సాయి ట్రస్ట్ తరఫున మెమెంటో అందజేత

**చింతపల్లి, మేజర్ న్యూస్:**

ఇటీవల గత కొంతకాలం గా కొంత మంది షిరిడీ సాయిబాబా పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను , శ్రీ సాయిబాబా భక్తులను కించ పరుస్తూ, దుర్భాషలాడిన విషయాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలోని శిరిడీ సాయి భక్త సంఘాల వారు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది అని సాయి ట్రస్ట్ సభ్యులు అన్నారు .వాటిని పరిశీలించిన పిమ్మట అధ్యక్షులు అత్యంత ఆశ్చర్యానికి గురి అయినారు. కొంత మంది షిరిడీ సాయిబాబా పై చేసిన అనుచిత వ్యాఖ్యలన్నిటిని బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు . ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు బీజేపీ పార్టీ విధానాలకు పూర్తి వ్యతిరేకం అని వారు స్పష్టం చేశారు. బిజెపి పార్టీ సమాజంలో ఐక్యతని, మతసామరస్యాన్ని, దేశభక్తిని పెంపొందించే విధంగా పనిచేస్తుంది కానీ, వ్యక్తుల మధ్య ప్రాంతాల మధ్య విభేదాలను ఎప్పటికీ సమర్థించదు అన్నారు.కొంత మంది చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతమైన వ్యాఖ్యలుగా బిజెపి పార్టీ భావిస్తుంది అని ,కోట్లాది మంది షిరిడీ సాయిబాబా భక్తుల మానో భావాలను కించపరిచే విధంగా కొంత మంది చేస్తున్న వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ షిరిడీ సాయిబాబా భక్తులందరికీ క్షమాపణ చెప్పాలని బిజెపి పార్టీ సూచన చేస్తూ సోషల్ మీడియా మాద్యమాలలో ఉన్న సంబంధిత వీడియోలను తక్షణం ఉపసంహారించుకోవాలని కోరుతున్నాము అని అన్నారు. ఇకపై భవిష్యత్తులో బిజెపి పార్టీలో ఉన్న



వారు ఎవరూ భక్తుల హృదయాలను గాయ పరిచే ఇటువంటి వ్యాఖ్యలను చేసి సమాజంలో వివాదలకు తావు ఇవ్వరు అని ఎన్.రామచందర్ రావు శ్రీ షిరిడీ సాయి భక్తులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ సాయిబాబా భక్తులందరి తరఫున తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావుకి కృతజ్ఞతలు అభినందనలు షిరిడి సాయి భక్త సమాజాలు తెలిపాయి. ఈ సందర్భంగా అధ్యక్షులకి శ్రీ సాయిబాబా వారి ప్రసాదాన్ని అందచేసి సాయిబాబా శాలువతో సత్కరించారు.సాయిబాబా భక్తులు ,వివిధ సాయిబాబా దేవాలయాల నుండి రాజవర్ధన్,మంచికంటి .ధనుంజయ, గుండా మల్లయ్య, మైనంపాటి. ప్రసాద్, పి వీ సాయిభాను ప్రతాప్, సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బాధితుల వద్దకే వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు..

### రోడ్డు ప్రమాద ఘటనపై వేగంగా స్పందించిన చివ్వేంల పోలీస్..

**సూర్యాపేట టౌన్ మేజర్ న్యూస్:** బాధితుల వద్దకు వెళ్లి ఫిర్యాదు స్వీకరించి అక్కడి నుండే ఎఫ?ఆర్ నమోదు చేసి ఎఫ?ఆర్ కాపీని బాధితులకు చివ్వేంల పోలీసులు అందించారు.శనివారంచివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధి వల్లభాపురం గ్రామ శివారులో ఆటో రోడ్డు ప్రమాదానికి గురికాగా ఆటోలో ప్రయాణిస్తున్న మహిళకు గాయాలయ్యాయి. రోడ్డు ప్రమాదానికి సంబంధించిన డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న చివ్వేంల పోలీసులు సంఘటనా పై వేగంగా ఘటన స్థలానికి చేరుకొని బాధితులను అంబులెన్స్ ఎక్కించి సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి నందు బాధితుల నుండి ఫిర్యాదు స్వీకరించి అక్కడే కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని బాధితులకు అందించామని చివ్వేంల ఎస్సై మహేష్ తెలిపారు. ఫిర్యాదుదారు గుంజి త్రివేణిఆటోలో గాయపడిన వారు తుర్కా బాబు,తుర్కా



మరియమ్మ,గుంజ సుగుణమ్మ,గుంజ విజయ్,తుర్కా వీరబాబు లకు గాయాలు కాగా విజయ్ కు సీరియస్ గా ఉండటంతో హైదరాబాద్ కు మెరుగైన చికిత్స కొరకు పంపించారు.

# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే దీపాలు ఆరిపోవడం బాధాకరం

### ఎమ్మెల్యే మందుల సామెల్

**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే దీపాలు వృత్తి నిర్వహణలో భాగంగా పాఠశాలకు వస్తున్న క్రమంలో కారు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య అధ్యక్షతన ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయుల సంతాప సభలో పాల్గొని మాట్లాడారు,ప్రాణాలు కోల్పోయిన ఉపాధ్యాయినీల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతులకు చేరో రూ.లక్ష ఆర్థిక సాయం తో పాటు గాయపడిన ఉపాధ్యాయులకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేయడంతో పాటు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల



అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,గుజ్జ భాస్కర్, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు, జిల్లా నాయకులు దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, మాచర్ల అనిల్, సంగెం గ్రామ సర్పంచ్ కలకోట్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ గా పదోన్నతి పొందిన భాస్కర్ రావు ను సన్మానించిన జిల్లా అధికారులు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థలు రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కు కేంద్ర ప్రభుత్వం ఐఏఎస్ గా పదోన్నతి పొందిన సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి ఆర్ వో జయమ్మ తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు జిల్లా కోశాధికారి సంపూర్ణ వారి సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలికల దినోత్సవం



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం లోని అంగన్ వాడి కేంద్రంలో శనివారం జాతీయ బాలికల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఆడపిల్లలను రక్షిద్దాం, ఆడపిల్లలను చదవనిద్దాం, లింగ సమానత్వం పాటిద్దాం అంటూ విద్యార్థులు, చిన్నారుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు చింతల విజయ, చుక్క సునిత, ఆయా మమత, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమేష్ చంద్ర, ఉపాధ్యాయులు ఆండాళమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన



**అడ్డగూడూర్, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్మండలం కొటమర్తి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు శనివారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సామేలు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామ సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ రావు, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, పాశం సత్యనారాయణ, చిత్తలూరు సోమన్న, విద్యాసాగర్, వివిధ గ్రామాల సర్పంచులుపాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలపై శిక్షణ



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్వరలో జరగనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలపై మున్సిపల్ ఎన్నికల ప్రత్యేక అధికారి, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె సతీష్ కుమార్, సీఐ సి వెంకటేశ్వర్లు, మేనేజర్ ప్రభాకర్, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్, జోనల్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా పోలీసు సంక్షేమం కోసం ఎస్పీ ఆధ్వర్యంలో అత్యాధునిక సదుపాయాలతో జిమ్ సెంటర్, సెంట్రల్ ప్రోవిజినల్ క్యాంటీన్ కూడా ఏర్పాటు చేశారు, క్రీడా మైదానాలు అభివృద్ధి చేశారు అని. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గుర్తు చేశారు.జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మాట్లాడుతూ. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తానని తెలిపారు. పని ఒత్తిడి, పని భారంతో సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోక చాలామంది సిబ్బంది అనారోగ్యాలతో బాధపడుతున్నారని అన్నారు. విధులు నిర్వహిస్తూనే కుటుంబ బాధ్యతలను, మీ ఆరోగ్యానికి శ్రద్ధ వహించాలని తెలిపారు. సరైన సమయంలో దూరప్రాంతాలకు వెళ్లి, వైద్య పరీక్షలు చేయించు కోలేక పోతున్నారని.దీనిలో భాగంగానే ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు సిబ్బంది సంక్షేమ దృష్ట్యా కార్పొరేట్ స్థాయి వైద్య పరీక్షలు అందుబాటులోకి తెచ్చామని ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సిబ్బందికి,మరియు సిబ్బంది కుటుంబాలకు, వైద్య పరీక్షలు చేయించడం జరుగుతుందని అన్నారు. గడచిన కొద్ది రోజులుగా పోలీసు సిబ్బంది, నిరంతరాయంగా కృషి చేస్తున్నారని ఎస్పీ అభినందించారు. దీర్ఘకాలిక వ్యాధులకు సైతం ఈ వైద్య శిబిరం ద్వారా చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. పరీక్షల అనంతరం అవసరమైన మందులు అందజేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరం నిర్వహించడ కోసం. సూర్యాపేట పట్టణానికి చెందిన హెల్త్‌ఫై హాస్పిటల్ యాజమాన్యం, సూర్యాపేట జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్, జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్యులు కృషి చేశాయని వారందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున అభినందనలు ధన్యవాదాలు తెలుపుతున్నానని. ఎస్పీ నరసింహా ఐపిఎస్ అన్నారు. ఈశిబిరం ద్వారా జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఎముకలు, నర్సింగ్ సేవలు, క్రిటికల్ కేర్, పిల్లలా వైద్య నిపుణులు, పంటి వైద్య నిపుణులు, వినికిడి నిపుణులు పాల్గొని వైద్య సేవలు అందించారు అన్నారు. అలాగే రక్త పరీక్షలు, గుండె పరీక్షలు, కిడ్నీ, కలయము, కొలస్ట్రాల్ పరీక్షలు చేయడం జరిగినది.జిల్లా ప్రభుత్వ వైద్యశాల వైద్య బృందం, హెల్తీ ఫై హాస్పటల్ వైద్య బృందం, జిల్లా మరియు సూర్యాపేట పట్టణ కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్, ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ వారు సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా ఆసుపత్రి వైద్యులు గీతాలక్ష్మి, డిఎస్పీ లు ప్రసన్న కుమార్, నర్సింహా చారి, సిఐ లు వెంకటయ్య, రాజశేఖర్ ఆర? లు ప్రవీణ్ కుమార్, జానయ్య, వెల్ఫేర్ ఆర?స? సాయిరాం, సురేష్, అశోక్, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సభ్యులు వెంకన్న, అంజన్ రెడ్డి, వెంకయ్య, సైదాబి, హెల్తీ ఫై అస్పటల్ నిర్వాహకులు చలపతి రావు, జిల్లా ,సూర్యాపేట పట్టణ కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్, ఫార్మాస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ యామ ప్రభాకర్, పెండెం విజయ్, ముషం హరి, శ్రీనివాస్, వైద్య బృందం, సిబ్బంది ఉన్నారు.

# మున్సిపల్ ఓటర్ల జాబితాపై హైకోర్టు మధ్యంతర ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవాలనికలెక్టర్‌కు స్పష్టం చేసింది.హైకోర్టు ఆదేశాల ప్రకారం ఈ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా, అత్యవసరంగా పూర్తి చేయాలని, ముఖ్యంగా ఆదేశాల ప్రతిని స్వీకరించిన తేదీ నుంచి ఏడు రోజుల్లోపు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని పేర్కొంది. ఈ వ్యవహారాన్ని ఫిబ్రవరి 20, 2026న మళ్లీ విచారణకు లిస్టు చేసింది.సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వచ్చిన ఈ ఆదేశాలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.తుదిఓటర్ల జా బితా, కుల రిజర్వేషన్ అంశాలపైకలెక్టర్ తీసుకునే నిర్ణయం ఆధారంగానే మున్సి పల్ ఎన్నికల నోటిఫికేషన్ జారీపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఈ పరిణా మాలతో సూర్యాపేటమున్సిపల్ఎన్నికలప్రక్రియపై తాత్కాలిక ఉత్కంఠ నెలకొంది.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**నాగారం, మేజర్ న్యూస్:** నాగారం మండలం డి.కొత్తపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శనివారం హైస్కూల్లో విద్యార్థులకు కబడ్డీ పోటీ లు నిర్వహించి గెలుపొందిన వారికి యూత్ నాయకులు పడిశాల పృథ్వీ రాజ్ చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్ల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు యూత్ నాయకులు సతీష్,గిరి, ఉపేందర్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రం అందజేత



**యాదగిరిగుట్ట ,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవ ఆహ్వాన మహోత్సవం--2026 కు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య కి భక్తి భావాలతో ఘనంగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ పండితులు, వేద పండితులు బీర్ల అయిలయ్య కి ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేసి, ప్రజాసేవలో, రాజకీయ జీవితంలో ఇంకా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, భగవంతుడి కృప ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా శ్రీ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తుల విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన మహోత్సవమని, ఈ పర్వదినాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ అన్నారు. శనివారం మోత్కూరులో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొనిమాట్లాడుతూ పోరాడిసాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని, సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని,ఇండ్ల స్థలాలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం లాంటి సమస్యలను పరిష్కరించాలని, జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో టీజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎండి ఖాజా పసియుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సురారపు నరేష్, మండల అధ్యక్షులు సోమన్న చారి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవనానికి స్థలం బహుకరణ



నాగారం, మేజర్ న్యూస్:నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో మహిళ సంఘం భవన నిర్మాణానికి స్థల ఇవ్వడానికి దాతలు గొప్ప మనసుతో ముందుకు వచ్చారు,అని సర్పంచ్ దోమలపల్లి సంధ్య గోవర్ధన్ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు.గ్రామ అభివృధిలో భాగంగా శనివారం 181 గజాల స్థలం ఇవ్వడానికి ముందుకు వచ్చి కడారి నాగయ్య తండ్రి రామయ్య కుమారులు సైదులు సోమయ్య రమేష్ కడారి రమణమ్మ భర్త సోమయ్య కుమార్తెలు నాగేంద్ర కళ్యాణి లకు సర్పంచ్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ పార్టీ సీనియర్ నాయకులు సుధాకర్ రెడ్డి లింగారెడ్డి కృష్ణమూర్తి కాసం భిక్షం వార్డు మెంబర్లు రింగు శేఖర్ భూషబోయిన రమేష్ పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు, కార్యదర్శి వి. మాధవిలత సూచనల మేరకు శనివారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా భువనగిరిలో ప్రభుత్వ షెడ్యూల్ కులముల అభివృద్ధి బాలికల వసతి గృహములో ప్యానల్ లాయర్ జి. నాగేంద్రమ్మ, న్యాయ సహాయ న్యాయవాది సరిత బాలికల చట్టపరమైన హక్కులు, సంరక్షణ, బాల్య వివాహ నిషేధం, బాల వివాహ నిషేధం, విద్యా హక్కులు, ప్రభుత్వ పథకాలు అంశాలపై అవగాహన కల్పించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర మాట్లాడుతూ హాస్టల్ ఉన్న విద్యార్థినిలకు అన్నివసతులతో పాటు వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ ను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలి

### గంగోరి సర్పంచ్ గోపగోని పాపయ్య



**మునుగోడు,మేజర్ న్యూస్:**పోషణ అభియాన్ ను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలనీ గంగోరి సర్పంచ్ గోపగోని పాపయ్య కోరారు.శనివారం మండలంలోని గంగోరి గూడెం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యమే గ్రామ భవిష్యత్తు అని, పౌష్టికాహారం ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గోపగాని మంజుల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగయ్య, ఉపాధ్యాయు సిబ్బంది,ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ జాతీయ బాలికల దినోత్సవం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు ముఖ్య అతిథిగా పాల్గొని బాల బాలికలకు . హక్కులు.రక్షణ. విద్యా విధానం . గుడ్ టచ్. బ్యాడ్ టచ్. బాలికలను.పుట్టనిద్దాం. రక్షిద్దాం. చదువిద్దాం.ఎదుగనిద్దాం.అనే నినాదం తో ముందుకు వెళ్లాలని సూచించారు. అనంతరం పాఠశాల లోని పిల్లలందరికీ పెన్నులు.పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో సిడిపిఓ శైలజ.బీ ఆర్ బీ కో ఆర్డినేటర్ అనంతలక్ష్మి..స్కూల్ ప్రధానోపాధ్యాయులు. అండాలు.జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది. సూపర్వైజర్స్. స్కూల్ టీచర్లు.పిల్లలు.అంగన్వాడి టీచర్స్. మహిళా సాధికారత టీం.. తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడోత్సవాలు ప్రారంభం



**అడ్డగూడూరు,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో క్రీస్తు శేషులు కత్తుల లింగరాజు యాదవ్ జ్ఞాపకార్ధకంగా తనతో పాటు చదువుకున్న 2016- 17 ఎస్ఎస్‌సి బ్యాచ్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన రాష్ట్ర స్థాయి ద్వితీయ కబడ్డీ క్రీడోత్సవాలను అడ్డగూడూరు ఎంఈఓ సబిత శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈనెల 24 నుండి 26 వరకు కబడ్డీ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు సర్పంచ్ వనజ సైదులు, ఎంపీ ఓ ప్రేమలత, ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్, బైరెడ్డి సందీప్ రెడ్డి, కడారి రమేష్, గజ్జల్లి రవి ,షేక్ సమీర్, పయ్యావుల రమేష్, దాసరి బాలరాజ్,గుజ్జ మత్యగిరి, మహేష్, భరత్, కబడ్డీ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం



**చింతపల్లి, మేజర్ న్యూస్:**చింతపల్లి మండల కేంద్రంలో లోవోల్టేజీ సమస్యతో ఎదురవుతున్న ఇబ్బందులను ప్రజలు స్థానిక సర్పంచ్ కాసారపు .శ్వేత శ్రీనివాస్ దృష్టికి తీసుకురాగా ఎలక్ట్రిషన్, సిబ్బందితో గ్రామంలో పర్యటించి ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఉన్నటువంటి ఎర్త్ బిట్లను పరిశీలించి లో వోల్టేజ్ వాస్తవమేనని నిర్ధారించుకుని సమస్యను అధిగమించడానికి కావలసిన ఉప్పు, నీరు, బొగ్గు తదితర సామాగ్రి సమకూర్చి గ్రామంలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ల వద్ద పనిచేయించి లోవోల్టేజ్ సమస్య తీర్చడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు. శ్వేత శ్రీనివాస్,మాజి కో ఆప్షన్ మెంబర్ జహంగీర్, మాజీ ఎంపిటిసి ఎలిమినేటి .నరసింహ్మా, యాచారం. సత్తయ్య, యాచారపు. శీను, కారోబరు ముంతాజ్, గ్రామపంచాయతీ సిబ్బంది ఖలీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సరైన వైద్యం అందించాలి



**నేరేడుచర్ల ,మేజర్ న్యూస్:** ప్రజలకు సరైన వైద్యం అందించాలని ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు వైద్యాధికారి డాక్టర్ నాగినిని కోరారు. శనివారం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు చందనబోయిన లక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులు కృషి చేయాలన్నారు. అనంతరం ఆమె పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని వైద్య అధికారికి అందజేశారు. కార్యక్రమంలో సయ్యద్ రేష్మ పావని శ్యామల మరియమ్మ దుర్గమ్మ జానీ బేగం పాల్గొన్నారు.

## క్లాసీఫైడ్

### లింకు డాక్యుమెంట్ పోయినది

శ్రీరాముల రజిని భర్త:రఘునందం శాంతినగర్, సూర్యాపేట వారికి సంబందించిన లింకుడాక్యుమెంట్ నెం:10801/2016 ఎస?ర్?వో సూర్యాపేట? తేది :28-11-2025 రోజున అనిరెడ్డిగూడెం నుండి పెన్ పహాడ్ ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో పోయినది. దొరికిన వారు 7337050291,9121951860 ఈ నంబర్స్‌కి లేదా పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ లో అందించగలరని మనవి.

# ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం చదువుకున్నట్లే

## మండల ప్రత్యేక అధికారిణి సుభాషిణి



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) మండల ప్రత్యేక అధికారిణి సుభాషిణి గారు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆడపిల్లలు ఉన్నత చదువులు అభ్యసించి, మంచి ఉద్యోగాలను సాధించడం ద్వారా తమ కాళ్ల మీద తాము నిలబడి కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉండాలని కోరారు. “ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం చదువుకున్నట్లే” అని పేర్కొంటూ, నేటి బాలికలే రేపటి సమాజానికి దిక్సూచులని తెలిపారు. ‘బేటి బచావో – బేటి పడావో’ స్ఫూర్తితో ప్రతి బాలిక అత్యున్నత స్థానానికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు.అధైర్యపడకండి – సమస్యలనుపంచుకోండి:విద్యార్థినులు జీవితంలో ఎదురయ్యే ఇబ్బందులకు భయపడి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఆమె హితవు పలికారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు అధైర్యపడకుండా తమకు నమ్మకమున్న ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు వివరించి పరిష్కారం వెతుక్కోవాలని సూచించారు. “మహిళ అతివ కాదు.. అతిబల” అని, ఆడపిల్లలు మానసికంగా దృఢంగా ఉండాలని పిలుపునిచ్చారు.వసతుల పరిశీలన:అనంతరం పాఠశాలలోని వంటశాల, సరుకుల గిడ్డంగి, విద్యార్థినుల నివాస గదులను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన పట్టిక (మెనూ) ప్రకారం భోజనం అందుతుందో లేదో తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు.సిబ్బందికి హెచ్చరిక:విధి నిర్వహణలో సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, సమయపాలన పాటిస్తూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. విద్యార్థుల విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యాన్ని కూడా సహించేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి విజయశ్రీ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**అంగన్ వాడి కేంద్రంలోని పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు అంగన్వాడి టీచర్లకు సూచించారు. శనివారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని అంగన్ వాడి కేంద్రం -2లో ఈసీసీ డే సందర్భంగా పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహార ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎరగాలి సుజాత, కొండ సరిత, పిల్లలు పాల్గొన్నారు.

## పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండల పరిధిలోని మోనికనిగూడెం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శనివారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి రాజు, పంచాయతీ కార్యదర్శి రాంబాబు,ఇతర అధికారులతో కలిసి శాస్త్రోక్తంగా పూజా కార్యక్ర మాలు నిర్వహించి, భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డుపల్లి రాజు మాట్లాడుతూ.. గ్రామపరిపాలన సౌకర్యాలను మెరుగు పరచడమే లక్ష్యంగా ఈ నూతన భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. పాత భవనంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అత్యాధునిక వసతులతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. భవనం అందుబాటులోకి వస్తే ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని, గ్రామ సమస్యల పరిష్కారానికి ఇది ఒక వేదికగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.పారదర్శకమైన పాలన అందించడంలో పంచాయతీ భవనం కీలక పాత్ర పోషిస్తుందని, గ్రామాభివృద్ధిలో ఇదొక మైలురాయిగా నిలిచిపోతుందని సర్పంచ్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామానికి కొత్త భవనం మంజూరు కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి..



నూతనకల్, మేజర్ న్యూస్ః గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని బక్కహేమ్లా తండా సర్పంచ్ గుగులోత్ కృష్ణా నాయక్ అన్నారు.శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలక మండలి సమావేశంలో పాల్గొని మాట్లాడారు.గ్రామంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుక వచ్చినట్లయితే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు.అనంతరం గ్రామస్తులు,మండల పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్ ని,స్థానిక పంచాయతీ కార్యదర్శి గడ్డమీది శ్రీనాథ్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకమండలి సభ్యులు, గ్రామస్తులు,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు యూనిఫాం పంపిణీ



**తుర్కపల్లి, మేజర్ న్యూస్ః** తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం చిన్నారులకు యూనిఫామ్ ను సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ పంపిణీ చేశారు. అనంతరం చిన్న పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగనవాడి విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు ,పౌష్టికాహారం అందిస్తుందని, అందజేసిన దుస్తులు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి వచ్చి మంచిగా చదువుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉదయ్ రెడ్డి,వార్డు సభ్యులు కొడపాక అక్షిత, నారా నాగరాజు, అనిల్, పంచాయతీ కార్యదర్శి ధార మహేందర్ ,అంగన్వాడీ టీచర్ నారా స్వప్న, వనజ, పాల్గొన్నారు.

## గుండెపోటుతో డ్రైవర్ మృతి



**నూతనకల్, మేజర్ న్యూస్ః** గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రంలో జరిగింది. గ్రామస్తులు కుటుంబ సభ్యులు తెలిసిన వివరాల ప్రకారం నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ అబ్దుల్లా (38) గత కొన్ని సంవత్సరాలుగా లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు.శనివారం గుండెపోటుతో మృతి చెం దారు. మృతునికి భార్య,కుమార్తె, కుమారుడు ఉన్నారు.మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మసీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె జహంగీర్,షకీల్ ప్రభుత్వాన్ని కోరారు.

## పరిటాల రవి వర్ధంతి



**కోదాడ,మేజర్ న్యూస్ః** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన సీనియర్ నాయకులు పరిటాల రవీంద్ర వర్ధంతిని శనివారం కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. సందర్భంగా పరిటాల రవీంద్ర చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని సైదేశ్వర రావు, ఓరుగంటి ప్రభాకర్, కొల్లు వెంకటేశ్వరరావు,ఉప్పగళ్ల శీను, గద్దె మురళి గురవయ్య పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే వేడుకలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో పెట్టాలి



**వలిగొండ, మేజర్ న్యూస్ః**రిపబ్లిక్ డే వేడుకలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో పెట్టాలని సామాజిక కార్యకర్త మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు శనివారం విలేకరులసమావేశంలో మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరిగినప్పుడే అందరికీ సమాన అవకాశాలు దక్కుతాయని భావించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు.. సామ్యవాద, లౌకిక, ప్రజా స్వామ్య, గణతంత్రం రాజ్యాన్ని నిర్మించాలని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులపాటు శ్రమించి, ఎన్నో నిద్రలేని రోజులు గడిపి భారత రాజ్యాంగాన్ని లిఖించారని, తాను రాసిన రాజ్యాంగ రచనలను 1949 నవంబర్ 26న సమ ర్పిం చారని, 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని అమలులోకి తెచ్చిన రోజు కాబట్టి రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని తెలిపారు.. కానీ ప్రస్తుతం అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకోకుండా, రిపబ్లిక్ డే సందర్భంగా కనీసం ఆయన ఫోటోను కూడా పెట్టకుండా మర్చిపోతున్నారని మండిపడ్డారు.. రిపబ్లిక్ డే సంద ర్భం గా అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రత్యేక జీవో జారీ చేసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ ఫోటో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

## సాగర్ సందర్శించిన రిటైర్డ్ హై కోర్ట్ న్యాయమూర్తి



**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్ః** అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శనివారం నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి వి. రాజగోపాల్ రెడ్డి తన మిత్రులతో కలసి సందర్శించారు. విజయ విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి ని డుమనూరు కోర్ట్ సూపరింటెండెంట్ శర్మ, ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు బుద్ధవనం చేరుకొని బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించిన తర్వాత బుద్ధ చరితవనం, ధ్యాన వనం, స్తూ పవనాలను వీక్షించారు. మహాస్తూపం సమావేశ మందిరంలో బుద్ధ వనం విశేషాలను తెలిపే లఘు చిత్రాన్ని తిలకించిన అనంతరం ధ్యాన మందిరంలో బుద్ధజ్యోతులను వెలిగించారు. వీరికి బుద్ధవనం ఎస్టేట్ మేనేజర్ రవి చంద్ర బుద్ధవనం బ్రోచర్లను అందజేసి బుద్ధవనం కండువాళతో సత్కరించారు. అనంతరం వీరు టూరిజం లాంచీలో నాగార్జున కొండను చేరుకొని నాగార్జునకొండ మ్యూజియాన్ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ డ్యాం వివరాలను, నాగార్జునకొండ మ్యూజియం, బుద్ధవనం చారిత్రక విశేషాలను తెలియజేశారు. వీరితోపాటు కోర్టు సిబ్బంది ఖాలిక్,నిరంజన్,శివ తదితరులు ఉన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లతో మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించాలి


**తిరుమలగిరి మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో చట్టబద్ధంగా అమలు చేసి మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు అన్నారు. శనివారం తిరుమలగిరి తాహసిల్దార్ హరిప్రసాద్ కు బీసీ జెఏసి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాంప్రభు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాకముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల తో పాటు విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ చట్టపరంగా అమలు చేయించినట్లయితే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాలు, ఒక తాటి మీదికి వచ్చి కాంగ్రెస్ పార్టీకి అండ దండలు అందిస్తారని చెప్పారు.అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆ హామీని విస్మరించి, గత నెలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించారని, ప్రస్తుతం మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలునిర్వహించడంకోసం రాష్ట్ర ప్రభుత్వం నోటఫికేషన్ విడుదల చేసి ఎన్నికలకు సిద్ధంగా ఉందని అన్నారు. రిజర్వేషన్లు అమలు పరచకుండా ఎన్నికలకు వెళ్లడం వల్ల మున్సిపాలిటీ చైర్మన్ సీట్లను, కార్పొరేషన్ మేయర్ సీట్లను, అదేవిధంగా కార్పొరేటర్లు, కౌన్సిలర్లు సీట్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. బీసీల ఓట్ల ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



చేయకుండా 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించి ఎన్నికలకు వెళ్లాలని కోరారు.లేదు, కాదు, కూడదు అని, రాష్ట్ర ప్రభుత్వం మొండిగా ఎన్నికలకు పోతే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలు మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు వంగరి బ్రహ్మం, గిలగత్తుల రాము గౌడ్, దుస్సా రామ్మూర్తి, చింతకింది సోమనారాయణ,పులిమామిడి సోమయ్య, పసునూరి శ్రీనివాస్, పులిమాటి వెంకన్న, పులిమామిడి బిక్షం, సుంకరి కిరణ్, గూడూరు వెంకన్న, విజయ్, మద్దూరి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ దంపతులపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదు

**కోదాడ, మేజర్ న్యూస్:** అభివృద్ధి అనే పదాన్ని వారి నరనరాన పునికి పుచ్చుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై కోదాడ మాజీఎమ్మెల్యే బొల్లంమల్లయ్య యాదవ్చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాస రావు శనివారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. కోదాడ లో మాజీ ఎమ్మెల్యే నిర్వహించిన సభలో మంత్రి ఉత్తమ్ దంపతులపై వ్యక్తిగత ఆరోప ణలు చేయడం సరికాద న్నారు. ప్రతిపక్ష పార్టీనేతగా ప్రభుత్వంపై, ప్రజల సమస్యలపై వ్యవహరిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, మంత్రి దంపతుల పై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోకపోతే ప్రజలే మరొకసారి బుద్ధి చెబుతారని అన్నారు. గతంలో కూడా ఇటువంటి వ్యాఖ్యలు ఎన్నోసార్లు చేశారని,తక్షణమే మాజీ ఎమ్మెల్యే బొల్లం బహిరంగ క్షమాపణలు చెప్పి తను చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశ రక్షణ కోసం యుద్ధ విమానాలు నడిపి, రాష్ట్రపతి భవన్ లో విధులు నిర్వహించిప్రజాసేవ చేయాలనీ తపనతో గత 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా మంత్రిగా ఎంపీగా ప్రజలకు ఎన్నో వేల కోట్ల రూపాయలు నిధు లు తీసుకొచ్చి కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేశారని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తుల పట్ల వ్యక్తిగతమైన ఆరోపణలు చేయడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలే కాదు , బిఆర్ఎస్పార్టీ వాళ్లు కూడా



ఇదేమిటని ముక్కున వేలుసుకుంటున్నారని అన్నారు. మరలా ఇటువంటివి పునరావృతం అయితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలి



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని ఇంచార్జ్ హెచ్ఎం మాతంగి సైదులు అన్నారు. శనివారం స్థానిక పిఎంశ్రీ జడ్.పి. హెచ్.ఎస్ నందు జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బాలికలు విద్య వైద్య శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రతిభ కనబరచాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానకి రాములు, సౌరి వెంకటేశ్వరరావు, నరసింహారావు,అన్నపూర్ణ,మాధవి వెంకట్ రెడ్డి, జానయ్య, వెంకటేశ్వర్లు బాలు,రామ్మూర్తి,యాదగిరి ,శ్రీనివాసరెడ్డి,లాల్ సాహెబ్ పాల్గొన్నారు.

## అవకతవకలను సరిచేయండి

**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్స్ కేటాయింపుల్లో జరిగిన అవకతవకలకు సంబంధించి శనివారం చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ కు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ వినతి పత్రంలో సొంత మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యా యులకు విధులు కేటాయించకూడదని నిబంధన ఉన్నప్పటికీ దానిని ఉల్లంఘించారని, రిటర్నింగ్ ఆఫీసర్ విధులు నిర్వర్తించడానికి తగినంత గజిటెడ్ హెడ్మాస్టర్ల సంఖ్య ఉన్నప్పటికీ మండల విద్యాధికారికి విధులు కేటాయించడం సరికాదని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, జిల్లా కార్యదర్శిలు నలపరాజు వెంకన్న, గేర నరసింహ మండల అధ్యక్షులు ఏసమల నాగయ్య కార్యదర్శి గడగోజు సతీష్ పాల్గొన్నారు.

## ఐద్వా జాతీయ మహాసభలకు జిట్ట సరోజ ఎంపిక



**చిట్యాల, మేజర్ న్యూస్:**హైదరాబాద్ లో ఈ నెల 25 నుండి 28 తేదీ వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14 వ మహా సభలకు ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ ఎంపికైనట్లు తెలిపారు.చిట్యాలపట్టణానికి చెందిన ఆమె గతంలో కేరళలో జరిగిన 13 లో జాతీయ మహాసభలకు కూడా హాజరయ్యారు. తనకు మరోసారి అవకాశం కల్పిం చిన కేంద్ర, రాష్ట్ర కమిటీల నాయకత్వానికి ధన్యవాదములు తెలిపారు.

# హనుమంత్ చంద్రన్నను మరవదు ఈ గడ్డ



**దేవరకొండ, మేజర్ న్యూస్:** శనివారం దేవరకొండ పట్టణంలోని కోర్టు ఎదురుగా ఉన్న చంద్రన్న విగ్రహానికి చంద్రన్న కుమారులు ప్రజా నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం నాయకులు చంద్రన్న చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు దివంగత కార్మిక నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజల మనిషి, పేద ప్రజల పక్షాన,కార్మికుల పక్షాన అండగా నిలబడే ఆపద్బాంధవుడిగా అందరికీ అన్నగా ఎదురులేని ప్రజా నాయకుడిగా ఎదిగి అర్ధాంతరంగా మనందరికీ దూరమై 21 సంవత్సరాలు గడిచిన పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు దేవరకొండ మాజీ సర్పంచ్ స్వర్గీయ హనుమంతు చంద్రన్న 21వ వర్ధంతి శనివారం దేవరకొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు చంద్రన్న పౌండేషన్ తరపున .దేవరకొండ మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన తాటికోలు జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థి ఎం.డి.ఫర్హాన్ కి, చంద్రన్న గోల్డ్ మెడల్ ప్రతిభా పురస్కారం, ,50000 వేల రూపాయల నగదు,గోల్డ్ మెడల్, పాఠశాలకు షీల్డ్ అందించడం జరిగింది, అనంతరం , కోదండ రామాలయం లో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో చంద్రన్న కుమారులు హనుమంతు వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాఘవేంద్ర గౌడ్, నియోజకవర్గ నాయకులు, చంద్రన్న అభిమానులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ను నేరడుగొమ్ము మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిమ్మాపురం గ్రామ ఉపసర్పంచ్ నీలం ఆంజనేయులు,ప్రజా ప్రతినిధులు,నేటి దిన పత్రిక సూర్య నేరడుగొమ్ము మండలం రిపోర్టర్ బెజవాడ శంకర్ గౌడ్ తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో పత్రికల పాత్ర చాలా ముఖ్యమైందని అన్నారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి ప్రభుత్వాల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావడంలో పత్రికల పాత్ర గణనీయంగా ఉందన్నారు.మండలంలో సూర్య దినపత్రిక కార్మికుల,కర్షకుల, మహిళల,విద్యార్థుల సమస్యలపై చేసే ప్రజా ఉద్యమాలను,ప్రభుత్వం దృష్టికి అధికారులకు తెలిసే విధంగా కథనాలు ప్రచురిస్తూ.. కల్పిత కథనాలకు చోటు లేకుండా వాస్తవాలతో వార్తలు రాయడంలో నేటి దినపత్రిక సూర్య పత్రిక యాజమాన్యం రిపోర్టర్లు ముందున్నారని కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గడ్డం వెంకటయ్య యాదవ్,గిరి యాదయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీలం ఆంజనేయులు, నేరడుగొమ్ము సర్పంచ్ సుధాకర్,మండల రిపోర్టర్ బెజవాడ శంకర్ గౌడ్, పలుగుతండ ఉపసర్పంచ్ తిరుపతి,సింగరాజుపల్లి ఉపసర్పంచ్ వెంకట్ యాదవ్,న్యూస్ 2 డే తెలంగాణ యూట్యూబ్ ఛానల్ పౌండర్ నాగటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి



**చిట్యాల, మేజర్ న్యూస్:** పని చేసే కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని కోరుతూ ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్తంగా జరిపే కార్మిక సమ్మె ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు.చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ కు శనివారం నాడు ఆయన మున్సిపల్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కలిసి సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుక వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసి, రోజు కు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల లక్ష్మయ్య, జిల్లా కమిటీ సభ్యులు జన్నపాల జ్యోతి, మేడి శోభ, నాయకులు జడల నర్సింహా, బాకీ అండాలు, రుద్రవరం అండాలు, మీసాల కిషన్,యమున, ధనలక్ష్మి, నరేష్, రాణి పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం





**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**
**చలో కోదాడ నిరసన ర్యాలీ విజయవంతం**
**భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్శ్రేణులు**

కోదాడ, మేజర్ న్యూస్ః దళిత యువకుడు కర్ల రాజేష్ పోలీస్ లా చిత్రహింసల వల్లనే చనిపోయాడని, అర్చక భాగ్యలైనా పోలీసులపై చర్యలు తీసుకోవాలని కుటుంబానికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కోదాడ పట్టణంలో నిర్వహించిన చలో కోదాడ నిరసన చలో కోదాడ ర్యాలీ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలనుండి భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు పట్టణంలో ఖమ్మం క్రాస్ రోడ్డు నుండి రంగా థియేటర్ చౌరస్తా వరకు భారీగా మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, నకరికల్లు మాజీఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాటాడుతూ కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ పోలీస్ హత్య జరిగి 60 రోజులుగడుస్తున్నా, జిల్లామంత్రి స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కనీసం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు.బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం, వారిని కాపాడే ప్రయత్నం చేస్తోందన్నారు. పోలీసులకు అడ్డు అదుపు లేకుండా, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి నెలకొందన్నారు.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలుపొందడంతో జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేయడం, ఆస్తి నష్టం కలిగించడం, దిమ్మెలు పగల గొట్టడం వంటి ఘటనలకు పాల్పడుతున్నా, పోలీసులు చూస్తూ ఊరుకుంటున్నారే తప్ప ఇప్పటివరకు ఒక్క చర్య కూడా తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా కోదాడ పట్టణ సీఐ శివశంకర్ వ్యవహార శైలి పూర్తిగా "రౌడీకి కాకి చొక్కా తొడిగినలా ఉందని మండిపడ్డారు. ఆయన గత చరిత్ర మొత్తం అవినీతిమయమైందని, కోదాడలో కూడా ఇసుక, మద్యం, మట్టి మాఫియాలతో ప్రత్యక్షంగా సంబంధాలు పెట్టుకొని అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. కేవలం లక్ష రూపాయల చెక్కు విషయంలో కర్ల రాజేష్‌ను విచారణ పేరుతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, అతని హత్యకు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి ప్రత్యక్ష కారణమై ఉన్నా, ఇప్పటివరకు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రాజేష్ మరణంలో విచారణ నుంచి పోస్టుమార్టం వరకు మొత్తం వ్యవస్థ పారదర్శకంగా లేదని స్పష్టం చేశారు.ఈ విషయంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అనేక ఆధారాలు ప్రజల ముందు, ప్రభుత్వ ముందు ఉంచినా చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే, స్థానిక ప్రజాప్రతినిధులైన ఉత్తమ్ దంపతులు తమ అధికారాన్ని ఉపయోగించి బాధ్యులను ఎలా వెనకేసుకొస్తున్నారో స్పష్టంగా అర్థమవుతోందన్నారు.రాజేష్ మరణంతో వృద్ధాప్యంలో ఉన్న అతని తల్లి అనుభవిస్తున్న కడుపుకోత చెప్పలేనిది అన్నారు.రాజకీయంగా తనను ఎదుర్కోలేక తనపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేసినా, ప్రజల మద్దతుతో వెనకడుగు వేయకుండా పోరాడుతున్నానని తెలిపారు. కానీ రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు జరుగుతూ న పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తే దాడులకు ప్రతిదాడులు తప్పవని హెచ్చరించారు.రాజేశ్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె నయీమ్, గట్ల కోటేశ్వరావు, ఇమ్రాన్ ఖాన్, తీగల కరుణాకర్ రావు, పిట్టల భాగ్యమ్మ, కర్ణ రాజేష్ తల్లి, అన్ని మండలాల అధ్యక్షులు,కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ హాస్టల్ తనిఖీ చేసిన సర్పంచ్



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్ :** నేరడుగొమ్ము మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల హాస్టల్ ని సందర్శించి తనిఖీ చేసిన నేరడుగొమ్ము సర్పంచ్ పులికంటి సుధాకర్, ఉపసర్పంచ్ ఎలిజర్ల శ్రీను. కూరగాయలని,వంట గదిని తనిఖీ చేశారు.హాస్టల్ సిబ్బంది ని సమస్యలు అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ ను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.విద్యార్థినీలకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థినిలు పరిశుభ్రమైన వాతావరణంలో ఉంటే వాళ్ళు చదువు పైన శ్రద్ధాసక్తులు కలిగి ఉంటారని తెలిపారు.వాళ్ళకి నాణ్యమైన ఆహారం అందించాలని హెడ్ కుక్ కి తెలిపారు. ఏఎన్ఎంకు విద్యార్థినిల ఆరోగ్యం పైన శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్,ఉప సర్పంచ్ శ్రీను, హాస్టల్ సిబ్బంది ఏఎన్ఎం సునీత,హెడ్ కుక్ రాణి,వాచ్ మెన్ మల్లమ్మ పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షునిగా కేశ గాని నాగేశ్వరరావు గౌడ్



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** సూర్యాపేట జిల్లా జై గౌడ్ ఉద్యమం జిల్లా అధ్యక్షునిగా కేశవన్ నాగేశ్వరావు గౌడ్ నిజై గౌడ్ జాతీయ అధ్యక్షులు వట్టికూటి రామారావు గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు గుంద్రాయితి నారాయణ గౌడ్ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేశ గాని నాగేశ్వరరావు గౌడ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జై గౌడ్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తానని గౌడ సమస్యలపై హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు నా మీద నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు అప్పజెప్పిన జాతీయ అధ్యక్షులు వట్టి కూటి రామారావు గౌడ్ కి అభినందనలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శేష గాని నరేష్ గౌడ్ తెలంగాణ మహిళా అధ్యక్షురాలు గాద గాని విమల గౌడ్రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మునుకుంట్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతోనే గ్రామాల అభివృద్ధి

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బూరు గడ్డ మాచవరం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి వార్షికోత్సవంలో భాగంగా ఆయన గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కనకదుర్గమ్మ, కంఠమహేశ్వర స్వామి దేవాల యం, హిందూ స్మశాన వాటికకు వెళ్ళు దారికి ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభాల లైట్లను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్య, ఎం'గాని బిక్షం,గండు సైదులు, బత్తిని వీరబాబు,చిమటసైదులు, ఎరగని మట్టపల్లి, గుండు అంజయ్య, బత్తిని సర్వయ్య,పెండెం మట్టపల్లి,మేకపోతుల వెంకన్న,రాగం నాగయ్య, గండు మల్లయ్య,బత్తినినరేష్,మేకపోతుల శ్రీను,గండు వెంకన్న, గడ్డం సత్యం పాల్గొన్నారు.



## పాతగుట్ట లక్ష్మీ నారసింహుడి అధ్యయనోత్సవాలు ప్రారంభం



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీ నారసింహుడి క్షేత్రంలో శనివారం అధ్యయనోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.ఉదయం ఆలయ అర్చకులు తిరుమంజనంతో అధ్యయనోత్సవాలు ప్రారంభించారు. వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా అధ్యయనోత్సవాలు నిర్వహించారు. సాయంత్రం తొళక్కం నిర్వహించారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆగమ శాస్త్రానుసారంగా ఆలయంలోని స్వామివారి మూలవిరాట్లకు 'తిరుమంజన' మహోత్సవాన్ని ఆలయ సంప్రదాయరీతిలో ఆలయ అర్చకులు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ వేడుక భగవానుడికి అత్యంత ప్రీతికరమైనదని అర్చకులు ప్రవచించారు..సాయంత్రం ఆలయంలో స్వామివారి నిత్యారాధనల తర్వాత ఆలయ అర్చకులు తొళక్కం ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ నెల 27వ తేది వరకు అధ్యయనోత్సవాలు వైభవంగా కొనసాగనున్నాయి. ఈ వేడుకలలో డిప్యూటీ కమిషనర్ ఎండోమెంట్ వినోద్ రెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి, డిఈఓ డి. భాస్కర్ శర్మ, సహాయ కార్యనిర్వాహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, భక్తులుస్వామివారిని దర్శించుకున్నారు.

## యాగమూర్తులకు హారతి ఇస్తున్న పూజారి



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో వీకెండ్ సెలవులు రావటంతో యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ పెరిగింది.వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనంకు 2గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంట సమయంపడుతోంది.క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు,ఆలయ మాఢ వీధుల్లు,కళ్యాణకట్ట, పుష్కరిణి,కొండపైబస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడుతున్నవి.. ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలో సువర్ణ పుష్పార్చన, వేద ఆశీర్వచనం భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పులిపలుపుల సర్పంచ్ కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మండలంలోని పులిపలుపుల గ్రామంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించారు.ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారంపై అవగాహన కల్పించారు.అనంతరం నూతన పాలక వర్గానికి ఐసిడిఎస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పందుల అంజయ్య,ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగమణి,ప్రధానోపాధ్యాయులు డి.కళావతిఅంగన్వాడీ సిబ్బందిసీహెచ్. ఈశ్వరమ్మ, పీ. సుమలత, ఎన్. ఝాన్సీ, ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో సిపిఎం పార్టీ పోటీ

**ఆలేరు, మేజర్ న్యూస్:** సిపిఎం ఆలేరు మున్సిపల్ పట్టణ జనరల్ బాడీ సమావేశం కాటమయ్య నగర్‌లో వడ్డెమాను బాలరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వ హించ బడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో ఆలేరు, భువనగిరి,యాదగిరిగుట్ట, పోచంపల్లి, మోత్కూరు,చౌటుప్పల్ తదితర ప్రాంతాలలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. కలిసివచ్చే లౌకికవాద,వామపక్ష,పజాతంత్ర శక్తులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా ఎన్నికల్లో ముందుకు సాగుతామని తెలిపారు.ఎన్నికలు కేవలం ధనం,మద్యం చుట్టూ తిరగకుండా, ప్రజల జీవన సమస్యలు,మౌలిక వసతుల కల్పన,అభివృద్ధి అంశాలపై ఆధారపడేలా ప్రచారం సాగాలని పిలుపునిచ్చారు.భవిష్యత్తులో ఏర్పడే పాలకవర్గాలు ప్రజా సమస్యలను సమర్థంగా పరిష్కరించాలంటే,అందులో వామపక్ష భావజాలం కలిగిన అభ్యర్థుల ప్రాతినిధ్యం అత్యవసరం అని అన్నారు.కులం,మతం, ధనం,మద్యం వంటి అంశాలకు లోనుకాకుండా,నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లాలోని ఓటర్లందరికీ ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ అనేక సంవత్సరాలుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం,పేదలకు గృహ స్థలాల కోసం,భూమిలేని పేదల కోసం భూ పోరాటాలు,మౌలిక వసతుల కల్పన కోసం ఉద్యమాలు నిరంతరంగా నిర్వ




హిస్తూ వచ్చిందని తెలిపారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ జిల్లాలో బలమైన నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,జిల్లా నాయకులు ఎంఎ.ఇక్బాల్,పట్టణ నాయకులు మోరీగాడి రమేష్,ఘనగాని మల్లేష్, మోరీగాడి మహేష్,మోరీగాడి అజయ్,చేన్న రాజేష్,కాసుల నరేష్, మోరీగాడి అశోక్,అంజయ్య,కటకం సుదర్శన్,బర్ల సిద్ధులు,మోరీగాడి స్వరూప, అయిలి చంద్రకళ,ఘనగాని భాగ్య, మోరీగాడి భాగ్యలక్ష్మి,మోరీగాడి అనిత,అయిలి అంజమ్మ,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాటు పరిశీలించిన ఎమ్మెల్యే వీరేశం



**నార్కెట్ పల్లి,మేజర్ న్యూస్ :** నార్కెట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం నాడు దేవాలయ కార్యనిర్వ అధికారి మోహన్ బాబుతో కలిసి పరిశీలించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండాతాగునీరు, పారిశుధ్యం,విద్యుత్, రవాణా మౌలిక సదుపాయాలు సమకూర్చాలని అధికారులకు సూచిం చారు. ఉత్స వాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు,పాల్గొన్నారు.

# గుండ్లగూడెం రైల్వే గేట్ వద్ద నిరసన దీక్ష

### రోడ్డు దుస్థితిపై ప్రజల ఆగ్రహం..ఏడు రోజులుగా ఆందోళనలు
### తక్షణమే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సిపిఐ డిమాండ్

**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు మండల పరిధిలోని గుండ్లగూడెం రైల్వే గేట్ సమీపంలో,గుండ్లగూడెం నుండి జనగాం వెళ్లే పాత రోడ్డులో భారీ గుంతలు ఏర్పడడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డును తక్షణమే మరమ్మతులు చేసి పునర్నిర్మాణం చేపట్టా లని డిమాండ్ చేస్తూ,గత ఏడు రోజులుగా నిరసన దీక్షలు,ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఈ ఉద్యమం గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరుగుతోంది.ఈ సందర్భంగా దీక్షకు మద్దతుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్కా వెంకటేష్,సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి గిరబోయిన స్వామి,సిపిఐ నాయకులు రాజు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్కా వెంకటేష్ మాట్లాడుతూ గుండ్ల గూడెం రైల్వే గేట్ నుండి పెంబర్తి వరకు రోడ్డును కొత్త రోడ్డుగా ఏపీఎల్ కింద మంజూరు చేయాలని స్థానిక ప్రజలు ఎన్నో రోజులుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ,సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు గానీ,ఇతర అధికారులు గానీ



ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు.ఈ పరిస్థితిపై సిపిఐ పార్టీ తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తూ,స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తక్షణమే జోక్యం చేసుకుని,రోడ్డును మరమ్మతులు చేయించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని విజ్ఞప్తి చేసింది.

## బాలికలు హక్కులను సద్వినియోగం చేసుకోవాలి



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రామారావు కోరారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ బాలికా దినోత్సవం, జాతీయ ఓటర్ల దినోత్సవంను ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగం, రాజనీతి శాస్త్రాల విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యువత ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. విద్యా బాల్య వివాహాలు రక్షణ వంటి సమస్యలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, ప్రజాస్వామ్య విజయంలో ఓటర్ పాత్రను ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగం కన్వీనర్, రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు సునంద విద్యార్థులకు వివరించారు. కార్యక్రమం ప్రియాంక, నగేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన కొనసాగుతుందా?




**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన కొనసాగుతుందా అని అనుమానం వస్తుందని బిఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు గుండ గాని రాములు గౌడ్ ఆరోపిస్తున్నారు. శనివారం విలేకరులసమక్షంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అవినీతి దోపిడిని ప్రశ్నించిన టిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టి వెబ్ సిరీస్ లాగా విచారణ జరుగుతుంది ఈ ప్రభుత్వం అని అన్నారు.6 గ్యారెంటీలు 420 హామీలు అమలు చేయలేక ప్రజల దృష్టి మరల్చడానికి కాం గ్రెస్ ప్రభుత్వం మా నాయకులపై తప్పుడు కేసులు పెడుతుంది.మూసీ నది సుందరీకరణ పేరుతో 1 లక్ష 50 వేల కోట్ల దోపిడీని అడ్డుకున్నాడు కేటీఆర్. తన అల్లుడి ఫార్మా కంపెనీ కోసం లగచర్ల గిరిజన రైతుల భూములు బలవం తంగా లాక్కోవడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తే ఆ బాధితులకు అండగా ఉన్నాడు కేటీఆర్ .హిల్ట్ పాలసీ పేరుతో 5 లక్షల కోట్ల దోపిడీని అడ్డుకున్నాడు కేటీఆర్.హెచ్‌సి యు భూములపై 10 వేల కోట్ల దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడితే అడ్డుకున్నది కేటీఆర్ .పేరుకే 7 వ గ్యారెంటీగా ప్రజాస్వామ్యం అన్నారు కానీ అడుగడుగునా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతూ పోలీసులు తుపాకులు పట్టుకుని కర్రలు పట్టుకుని యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారని అన్నారు.

## ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా ఒగ్గు సతీష్



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** మండల పరిధిలో నాగులపహాడ్ గ్రామంలో కాకతీయ రాజులు నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ త్రికుటేశ్వరాలయం లో ఫిబ్రవరి 15న జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సర్పంచ్ సంకరమద్ది నిరంజన్ రెడ్డి అధ్యక్షతన ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా ఒగ్గు సతీష్, ఉపాధ్యక్షులుగా ఏదుల్ల రామ్ రెడ్డి, ఒగ్గు దేవయ్య, ప్రధాన కార్యదర్శిగా కుక్కడపు నాగరాజు( గజిని) సహాయ కార్యదర్శిగా మామిడి సందీప్, గోలి శ్రీను, బూరుగు సోమయ్య, కోశాధికారి గా కందుకూరి నరేష్, కార్యవర్గ సభ్యులుగా మీసాల నాగరాజు, నంద్యాల వెంకటరెడ్డి, ఒగ్గు సైదులు, విజయ రావు, మచ్చ శంకర్, మీసాల బాబు, కొండ గణేష్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సర్పంచ్ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ ఒగ్గు సతీష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామ ప్రజలందరి సహకారంతో మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన గ్రామ ప్రజలను వివిధ పార్టీల నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ కృష్ణారెడ్డి, కొండ జానకి రాములు, సంకరమద్ది శ్రవణ్ రెడ్డి, ఏపూరి నగేష్, శంకరమద్ది సుధీర్ రెడ్డి, మీసాల సోమయ్య, సంకరమద్ది పుల్లారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ రాయి రమేష్, కుర్రి శ్రీను, పోగుల జానయ్య, బూర్గు అంజయ్య, జగ్గారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి,వంశీ పాల్గొన్నారు.

## ఆడపిల్ల చదువు అవనికి వెలుగు



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండల కేంద్రంలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో బాలల పరిరక్షణ కమిటీ (సిపిసి) అంగన్వాడి సూపర్ వైజర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి సీపీసీ కమిటీ కూడా వేశారు. ముఖ్య అతిథిగా మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పులికంటి సుధాకర్, ఉపసర్పంచ్ ఎలిజర్ల శ్రీను హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇరువురిని ఘనంగా సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.పిల్లలని సరైన సమయంలో బడికి పంపాలన్నారు.బాల్య వివాహాలు చేయకూడదని ఆడపిల్లల్ని చదివించాలన్నారు. ఆడపిల్ల చదువు ఇల్లునే కాదు సమాజాన్ని కూడా తీర్చిదిద్దుతుందన్నారు.గర్భిణీ స్త్రీలకు బలసంవర్ధక ఆహారం అందజేయాలని కోరారు.పరిశుభ్రతను పాటించే విధంగా సూచనలు ఇవ్వాలన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్ ఉప సర్పంచ్ శ్రీను, అంగన్వాడి సూపర్ వైజర్ మేరీ,టీచర్ నిరంజనమ్మ, గ్రామ్య స్వచ్ఛంద సంస్థ మీనా కుమారి,ఆశా వర్కర్లు అరుణ, కిషోర బాలికల ఉపాధ్యాయులు,పోలీస్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, యువకులు సిగలంపట్ల పుల్లయ్య,గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దాం



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండలం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని . నరసింహులగూడెం గ్రామంలో క్షయ వ్యాధి (టిబి)నిర్ధారణ వైద్య శిబిరాన్ని శనివారం సర్పంచ్ కుంచం ఇందిరా నరసయ్య ప్రారంభించారు, ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు.క్షయ వ్యాధి లక్షణాలున్న వారి నుండి 11 మందికి కళ్లె సేకరించి లాబరేటరీ కి పంపించామనిటీబీ నోడల్ పర్సన్ లింగం రామకృష్ణ అన్నారు, క్షయ వ్యాధి మైకో బ్యాక్టీరియాశీట్యూబర్ క్యూలోసిస్ బ్యాక్టీరియా ద్వారా సంక్రమిస్తుంది.ఇది ఊపిరితిత్తులను తీవ్రంగా ప్రభావితం చేసే అంటువ్యాధి ఈ బ్యాక్టీ రియా గాలి నీరు మొదలైన వాటిలోని వెక్టర్స్ ద్వారా వ్యాపి స్తుంది. ఇది సోకిన వ్యక్తి తుమ్మినప్పుడు దగ్గినప్పుడు తుంపర్ల ద్వారా బయటకు వచ్చి మరొకవ్యక్తికి అంటువ్యాధిగా వ్యాపిస్తుంది.. వ్యాది నిరోధక శక్తి తక్కువ ఉశీడి బలహీనంగా ఉన్న వాళ్లకు తొందరగా వ్యాపిస్తుంది. అని అన్నారు. వ్యాధి యొక్క లక్షణాలు ఎడతెరిపి లేకుండా వారానికి మంచి దగ్గు, ఆయాసం,చాతీబాగంలో మంట, చలి జ్వరం,చమటలు పట్టడం, బరువు తగ్గడం ,ఆకలి మందగించడం, కల్లె లో రక్తపు చారలు రావడం వంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే ఆశ వర్కర్లకు తెలియజేసి తెమడ పరీక్ష చేయించుకోవాలని తెలిపారు.ఈ వ్యాధి 2030 వరకు పూర్తిగా నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కొరకు ప్రతి నెల 500 రూపాయలు కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.ఈ వ్యాధికి ఆరు నెలల చికిత్స తీసుకుంటే పూర్తిగా నయమవుతుంది.మందులు వాడకుండా నిర్లక్ష్యం చేస్తే ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని మరణిస్తారు కాబట్టి దీనిపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి,ఏ ఎన్ ఏం పద్మ, . గ్రామపంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, ల్యాబ్ టెక్నిషియన్ ఫణిందర్, ఆశా కార్యకర్తలు లక్ష్మీ,సుధారాణి, విజయలక్ష్మి జిపి వర్కర్లు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**ఆలేరు,మేజర్ న్యూస్:**రక్తదానం చేయడం మహత్తరమైన సేవ అని,ప్రతి ఒక్కరూ దీనిని సామాజిక బాధ్యతగా భావించాలని వెంకట రమణ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప అన్నారు.ఆలేరు పట్టణంలో రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని స్వయంగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు.విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఎం. ఎస్. ఎన్ వాలంటరీ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడిందని తెలిపారు.ప్రతి వ్యక్తి సంవత్సరానికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయడం వల్ల శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని,ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వివరించారు.ఆరోగ్యంగా ఉండాలంటే సమయానికి భోజనం చేయడం,ఎక్కువగా నీరు త్రాగడం,ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం అత్యంత అవసరమని సూచించారు.గత పది సంవత్సరాలుగా రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరంతరంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించబడుతూ,పెద్దలతో పాటు యువత కూడా ఉత్సాహంగా పాల్గొంటుండటం అభినందనీయమని అన్నారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయం తి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అత్యంత ప్రశంసనీయం అని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు పులిపలుపుల మహేష్,మంగ నర్సింహులు,పటేల్ వంశీ రెడ్డి,నరసింహ రాజు,పంతం కృష్ణ,సీసా రాజేష్,సంగు భూపతి,మోర్తల రమణ రెడ్డి,అరవింద్, రవి,రాజశేఖర్,అనిల్,రామకృష్ణ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28 నుండి శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద శ్రీ వేణుదగోపాల సీతారామచంద్ర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 28 నుండి ఫిబ్రవరి 5 తేదీ వరకు జరుగుతాయని ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి శనివారం ఒక ప్రకటన తెలిపారు. ఈ నెల 28న అధ్యయనోత్స వాలతో బ్రహ్మోత్సవాల ప్రారం భం, ఫిబ్రవరి 1వ తేదీన రాత్రి స్వామి వారి కళ్యాణం, 2న భజనలు కోలాటాలు, సంస్కృతిక కార్యక్రమాలు, 3న విష్ణు సహస్రనామ స్తోత్ర పారా యణం, జాన పద,భక్తిగీతాలు, 4న స్వామి వారిని పట్ట ణంలో ఊరేగింపు,5న సంగీత విభావరి, సంకీర్త నలు, పవళింపు సేవ కార్యక్రమాలతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగిస్తాయని ఆయన తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్స వాలలో అధిక సం ఖ్యలో భక్తులు పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# 'సూర్య' దినపత్రిక 2026 క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ





గుర్రంపోడ్, మేజర్ న్యూస్: గుర్రంపోడ్ మండల కేంద్రంలో 'సూర్య' నేటి దిన పత్రిక 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకకు ఎంపీడీవో మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో లిటిల్ చాంపియన్ స్కూల్ కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ గారు ప్రత్యేక అతిథిగా పాల్గొని, ఎంపీడీవో ,పత్రికా ప్రతినిధులతో కలిసి నూతన క్యాలెం డర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, పత్రికలు సమాజానికి దిక్సూచిలా పనిచేస్తాయని, 'సూర్య' దినపత్రిక విద్య ,సామాజికాంశాలకు పెద్దపీట వేస్తూ ప్రజల మన్ననలు పొందుతోందని అభినందించారు.ఎంపీడీవో మహేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడ్ మండల సూర్య నేటి దిన పత్రిక రిపోర్టర్ పాల డుగు శ్రీధర్ , కొత్త నాగరాజు, ముష్టిపల్లి లింగస్వామి, పోలేపల్లి శేఖర్, ఇతర పత్రికా సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డులలో పర్యటించిన ఎమ్మెల్యే వీరేశం



**చిట్యాల,మేజర్ న్యూస్:** చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పలు వార్డులలోని ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలతో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి వార్డులో బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి, కష్టపడి పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల దేవదాసు, మారగొని ఆంజనేయులు,పాటి మాధవరెడ్డి, ఎద్దులపూరి కృష్ణ,బెల్లి సత్తయ్య, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సామెల్



**తిరుమలగిరి మేజర్ న్యూస్ :** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లబ్ధిదా రులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ హరిప్రసాద్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్,సర్పంచ్ కిషన్, అబ్బాస్, యాదగిరి, కృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్



**బీబీనగర్,మేజర్ న్యూస్:** విద్యార్థులలో శాస్త్ర సాంకేతికత పట్ల అవగాహన కల్పించుటకు వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికితీయడానికి ప్రతి యేటా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కిడ్స్ కింగ్ డామ్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ కె.వి మధుసూదన్ రెడ్డి అన్నారు.జనవరి 25,26 వ తేదీన నిర్వహించే సైన్స్ ఫెయిర్ కార్యక్రమం సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో కాలుష్య నివారణ, పునరుత్పాదకశక్తి, వనరులు, వ్యవసాయంలో సాంకేతికత,నీటి సంరక్షణ జీవశాస్త్రం,ఆరోగ్యం, సింధూర్ లాంటి విషయాల పట్ల ప్రజలలో అవగాహన కల్పించడం కొరకు విద్యార్థుల ద్వారా లైవ్ ప్రాజెక్ట్ ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.నేడు వ్యవసాయ రంగంలో వచ్చిన అధునాతన పద్ధతుల వలన ఆరోగ్యం పై ఎలాంటి ప్రభావం చూపుతుందని వాటి నివారణకు చేపట్టవలసిన విషయాలపై సైన్స్ ఫెయిర్ ద్వార అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.శాస్త్రీయ ఆలోచన శాస్త్రీయ పరిశీలన శాస్త్రీయ ఆచరణ మా విద్యాసంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు.గత 25 సంవత్సరాల నుండి ప్రజలలో వినూత్నమైన మార్పుల కోసం సైన్స్ ఫెయిర్ ద్వారా వివరించడం జరుగుతుందని ఆయన అన్నారు.అదేవిధంగా సైన్స్ ఫెయిర్ లో భాగంగా మెగా ఉచిత కంటి పరీక్ష కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రజలు ఆ కంటి పరీక్ష కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.